రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
- శివన్నగూడెం, కిష్టారాయపల్లి సాగునీటి ప్రాజెక్టులపై అధికారులతో సమీక్ష

అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, జూన్29 : శివన్నగూడెం, కిష్టారాయపల్లి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం అందేలా చూడాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మునుగోడు క్యాంపు కార్యాలయంలో శనివారం చండూరు, దేవరకొండ ఆర్డీఓలతో ఆయన సమీక్ష నిర్వహించారు. శివన్నగూడెం, కిష్టరాయపల్లి ప్రాజెక్టుల కింద ముంపునకు గురువుతున్న గ్రామాల్లో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, భూ పరిహారం విషయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. భూ సేకరణ విలువను రీ సర్వే చేయాలని, హౌస్ స్ట్రక్చర్ రీవాల్యుయేషన్‌లో అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ముంపు పాంత్రాల్లో ఇప్పటి వరకు గుర్తించని ఇండ్లు, భూములు ఏమైనా ఉంటే వాటిని కూడా గుర్తించాలన్నారు. భూసేకరణ చేయకుండా మిగిలిపోయిన భూములను సర్వే చేసి ఆ భూములు కలిగిన రైతులకు కూడా నష్టపరిహారం అందేలా చూడాలని చెప్పారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలో భాగంగా 18 ఏండ్లు నిండిన యువకుల వయస్సుకు సంబంధించి కటాఫ్ డేట్ పెంచాలని తెలిపారు.

శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల పరిశీలన

మండల కేంద్రంలోని శిథిలావస్థలో ఉన్న ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న పలు శాఖల ప్రభుత్వ కా ర్యాలయ భవనాలను వాటి స్థలాలను ఎమ్మె ల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం కోసం అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలు ఉంటే ఒకటే దగ్గర ఉంటే బాగుంటుందన్నారు.మండల కేంద్రంలో పీహెచ్‌సీ నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వ పాలిటెక్నిక్, ఇంటర్, డిగ్రీ కళాశాలల భవనాల నిర్మాణానికి సరిపడా అనువైన స్థలం గుర్తించాలన్నారు. వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయ భవనాలు శిథిలావస్థలో ఎన్ని ఉన్నాయి వాటి నిర్మాణానికి భూమి విస్తీర్ణం ఎంత ఉందని సర్వే చేసి పూర్తి వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వశాఖల కార్యాలయ భవనాలు ఒకే దగ్గర ఉండడానికి నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తానని అధికారులకు హామీ ఇచ్చారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న ప్రభుత్వ విప్ ఐలయ్య

రాజాపేట, జూన్ 29 : మండలంలోని రఘునాథపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివేకానంద యువజన సంఘం అందించిన నోట్ పుస్తకాలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శనివారం పంపిణీ చేశారు. 200 మంది విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు అందజేసినట్లు వివేకానంద యువజన సంఘం ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నెమిలె మహేందర్‌గౌడ్, ప్రధానోపాధ్యాయుడు పెంటపర్తి మాధవరెడ్డి, ఎంపీటీసీ బుడిగె రేణుకాపెంటయ్యగౌడ్, మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్‌కుమార్, బొడ్డు వెంకటేశ్వర్‌రావు, యువజన సంఘం అధ్యక్షుడు బల్ల యాదేశ్, బింగి రాజు, బింగి రమేశ్ పాల్గొన్నారు.

ఎల్ ఓసీ అందజేత

ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, జూన్ 29 : మండలంలోని రామలింగంపల్లి తండాకు చెందిన రమావత్ రాజునాయక్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.50లక్షల ఎల్ ఓసీని ఆయన కుటుంబ సభ్యులకు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులందరూ వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సామ మధుసూదన్ రెడ్డి, మండలాధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, నాయకులు గణేశ్, మహిపాల్ నాయక్, రాంబాబు, రమేశ్, వెంకటేశ్‌నాయక్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తిగా చేయాలి

రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఈఈ సత్యనారాయణ

మోత్కూరు, జూన్ 29 : మున్సిపాలిటీలో రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఈఈ సత్యనారాయణ అన్నారు. మున్సిపాలిటీలో జరుగుతున్న రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, కమిషనర్ శ్రీకాంత్, డీఈ మనోహరి, ఏఈ సురేశ్ ఉన్నారు.

రామన్నపేట దవాఖాన స్థాయిని వంద పడకలకు పెంచాలి : సీపీఎం

అదనపు కలెక్టర్ గంగాధర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రామన్నపేట, జూన్ 29 : రామన్నపేట ప్రభుత్వ దవాఖానను వంద పడకల స్థాయికి పెంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదనపు కలెక్టర్ గంగాధర్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాల చరిత్ర కలిగి ఆరు మండలాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న దవాఖాన శిథిలావస్థకు చేరి పెచ్చులు ఊడి పడుతున్నాయన్నారు. ఏరియా దవాఖాన బోర్డు పెట్టి పదేండ్లు అవుతున్నా నేటికీ అమలుకు నోచుకోలేదని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జెల్లెల పెంటయ్య, వనం ఉపేందర్, నర్సింహా చారి, నరేందర్, హన్మంతు, బాలరాజు, సోములు, నగేశ్, శ్రీనివాస్, సురేందర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

CHANGE OF NAME
I, MANDADHI NAGESHWAR RAO S/o MANDADHI RAMA RAO, R/o 1-4-249/102/1/B/19/ 1/A; Balaji Nagar, SURYAPET, SURYAPETdist. T.G. hereby state that my name recorded in my SSC certificate as M V NAGESHWAR RAO S/o RAMA RAO. I changed my name as per Aadhar card as MANDADHI NAGESHWAR RAO S/o MANDADHI RAMA RAO. Hence both names are same.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
సల్లగొండ : 9182777626 | సల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుమళ్ల : 9182777638

ధరణి పెండింగ్ దరఖాస్తులకు పరిష్కారం

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పక్కన అదనపు కలెక్టర్ బీఎస్ లత

సూర్యాపేట, జూన్ 29 : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను పది రోజుల్లో పరిష్కరిస్తామని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శనివారం ధరణి సమస్యలపై సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వేగంగా పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బందిని సమన్వయం చేస్తున్నట్లు చెప్పారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బీఎస్ లత, అధికారులు పాల్గొన్నారు.

బొగ్గు గనుల వేలాన్ని కేంద్ర ప్రభుత్వం నిలిపివేయాలి

- కలెక్టరేట్ ఎదుట సీపీఎం నాయకుల ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

బొడ్రాయిబజార్, జూన్ 29 : కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న బొగ్గు గనుల వేలాన్ని వెంటనే నిలిపివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కలెక్టరేట్ ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర ప్రభుత్వం వేలం వేస్తున్నదన్నారు. సింగరేణి బొగ్గు గనుల తవ్వకం కోసం స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థ అని, శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి అందించాలని డిమాండ్ చేశారు. బొగ్గుగనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి హైదరాబాద్ కేంద్రంగానే వేలం పాట ప్రక్రియను ప్రారంభించడం అన్యాయమన్నారు. వేలం పాట ద్వారా ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వేలంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొనడం ప్రైవేటీకరణను ఆమోదించడమే అన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, జిల్లపల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, శేఖర్, సైదమ్మ, పులుసు సత్యం, పల్లె వెంకటరెడ్డి, చినపంగ నర్సయ్య, ఎల్గూరి గోవింద్, బెల్లంకొండ సత్యనారాయణ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేడు నూతనకల్ మండల సర్వసభ్య సమావేశం

నూతనకల్, జూన్ 29 : మండల సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సునీత తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని సూచించారు.

బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులు

మఠంపల్లి ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఆంజనేయులు

మఠంపల్లి, జూన్ 29 : మండలం ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఆంజనేయులు శనివారం వాధ్యతలు చేపట్టారు. ఎంపీడీఓగా పని చేస్తున్న మామిడి జానకిరాములు ఉద్యోగ విరమణ పొందగా ఎంపీఓ ఆంజనేయులుకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు.

నేడు రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

పాలకవీడు, జూన్ 29 : మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో ఆదివారం రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ, సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఏఓ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంటకు నిర్వహించే కార్యక్రమానికి రైతులు హాజరై తమ అభిప్రాయాలు తెలుపాలని కోరారు.

నేడు విశ్వబ్రాహ్మణుల వివాహ పరిచయ వేదిక

మిర్యాలగూడటౌన్, జూన్ 29 : నల్లగొండ జిల్లా విశ్వబ్రాహ్మణసేవా సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని నందిపహాడ్ జేఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు తెలిపారు. శనివారం స్థానికంగా వారు మాట్లాడుతూ ఈకార్యక్రమానికి వనపర్తి డిప్యూటీ కలెక్టర్ చొల్లేటి వెంకటేశ్వర్లు హాజరుకానున్నట్లు తెలిపారు. విశ్వబ్రాహ్మణ బంధువులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ మిర్యాలగూడ కోకన్వీనర్ తాడోజు శ్రీనివాసా చారి, నారా బత్తుల శ్రీనివాసాచారి, సంఘం మండలాధ్యక్షుడు ఈశ్వరాచారి పాల్గొన్నారు.

కేవీకేకు రెండు అవార్డులు

త్రిపురారం, జూన్ 29 : మండలంలోని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రానికి రెండు ఉత్తమ అవార్డులు వచ్చినట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25 నుంచి 27వరకు ఏపీలోని రాజమండ్రిలో జరిగిన వార్షిక జోనల్ వర్క్‌షాప్‌లో భాగంగా రెండు అవార్డులను అందించినట్లు పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన 72 కేవీకేల ప్రజాప్రతినిధులు హాజరయ్యారని, అందు లో నేరుగా విత్తే పద్ధతికి కంపసాగర్ కేవీకేకు అవార్డు రావడం వచ్చినట్లు పేర్కొన్నారు. భారత వ్యవసాయ పరిశోధన సంస్థ అటారి జోన్‌లో రైతులకు సమాచారం అందించడంలో మొదటి స్థానం ఉన్నందుకు అవార్డు వచ్చినట్లు వివరించారు. కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు శుభాకాంక్షలు తెలిపారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- డీఏఓ శ్రీధర్‌రెడ్డి

స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న డీఏఓ శ్రీధర్‌రెడ్డి

హుజూర్‌నగర్, జూన్ 29 : డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం హుజూర్‌నగర్‌లోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఏడీఏ సంధ్యారాణితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణంలో రిజిస్టర్, స్టాక్ బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పంటల నమోదులో భాగంగా జీలుగు పంటను పరిశీలించారు. ఆయన వెంట ఏఓ స్వర్ణ ఉన్నారు.

రైతు భరోసా పథకంపై అభిప్రాయ సేకరణ

సమావేశంలో మాట్లాడుతున్న డీసీఓ పద్మ

చివ్వెంల, జూన్ 29 : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకంపై రైతులు తమ అభిప్రాయాలు తెలుపాలని ప్రాథమిక సహకార సంఘాల డీసీఓ పద్మ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధరీర్‌రావు అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. పీఏసీఎస్ ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు అందిస్తున్నామని, రైతులకు కావాల్సిన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎక్కువ మంది రైతులు సాగు చేసిన భూమికి రైతు భరోసా ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో డీసీఎల్సీ కృష్ణ, సీఈఓ వాసు, ఏఓ ఆశాకుమారీ, ఎఈఓలు పవన్, సాయి, వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కుర్రా సైదులు పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్లు లేకుండా వాహనం నడిపితే చర్యలు : టూటౌన్ సీఐ నాగార్జున

సీజ్ చేసిన వాహనాలతో పోలీసులు

మిర్యాలగూడ, జూన్ 29 : నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేసి వాహనదారులపై చర్యలు తీసుకుంటామని టూటౌన్ సీఐ నాగార్జున అన్నారు. పట్టణంలో వాహనాలు తనిఖీ చేసి నంబర్ ప్లేట్లు లేకుండా వెళ్తున్న 15 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు వాహనదారులు తమ వెంట సంబంధిత పత్రాలతోపాటు తప్పకుండా వాహనానికి నంబర్ ప్లేట్లు ఉండేలా చూసుకోవాలన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

పంటలకు మద్దతు ధర కోసం చట్టం చేయాలి : సీపీఎం

నిరసన తెలుపుతున్న సీపీఎం, అనుబంధ సంఘాల నాయకులు

చిట్యాల, జూన్ 29 : అన్ని రకాల పంటలకు మద్దతు ధర కోసం పార్లమెంటులో చట్టం చేయాలని కోరుతూ సీపీఎం, రైతు సంఘం నాయకులు శనివారం చిట్యాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేశ్ మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, ఐతరాజు నర్సింహ, అరూరి శ్రీను, శీల రాజయ్య, లడే రాములు, బొబ్బలి సుధాకర్ రెడ్డి, గుడిసె లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నేడు శిక్షణ తరగతులు

సీపీఎం నియోజకవర్గ స్థాయి శిక్షణ తరగతులను ఆదివారం చిట్యాలలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేశ్ తెలిపారు. లక్ష్మి పాపిరెడ్డి గార్డెన్స్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే తరగతులకు చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూరు మండలాలలోని శాఖ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రైవేట్ పాఠశాలల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి : కేవీపీఎస్

హాలియా, జూన్ 29 : ప్రైవేట్ పాఠశాలల విద్యావ్యాపారాన్ని అరికట్టాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను కోరారు. హాలియాలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాణమైన విద్య పేరుతో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను నిలువుదోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.

పేద, మధ్యతరగతి వర్గాల తల్లిదండ్రుల సంపాదన విద్యార్థుల ఫీజులు చెల్లించడానికి సరిపోవడం లేదని వాపోయారు. సమావేశంలో నాయకులు దైద శ్రీను, దొంతాల నాగార్జున, దోరెపల్లి మల్లయ్య, మేకల వెంకన్న, జీవన్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి పాఠశాల అభివృద్ధికి జడ్పీ నిధులు

- జడ్పీటీసీ వీరప్రసాద్‌యాదవ్

మాట్లాడుతున్న జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్

అర్వపల్లి, జూన్ 29 : అర్వపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి జడ్పీ నిధులు విడుదలైనట్లు జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ తెలిపారు. శనివారం ఆయన పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో స్టేజీ నిర్మాణానికి రూ.3లక్షలు, నీటి వసతి కల్పనకు రూ.2లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు. పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. ఆయన వెంట ఎంఈఓ బాలూనాయక్, ఉపధ్యాయులు ఉన్నారు.

సాయిచంద్‌కు నివాళి

సాయిచంద్ ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాలకవీడు, జూన్ 29 : గాయకుడు, బీఆర్ఎస్ నాయకుడు సాయిచంద్ ప్రథమ వర్ధంతిని శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ యూత్ నాయకుడు పెరుమాళ్ల సతీశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిచంద్ ఫ్లెక్సీకి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో సాయిచంద్ తన పాటలతో ప్రజలను చైతన్య పర్చాడన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మంద నాగయ్య, మహబూబ్ అలీ, గంగరాజు కరుణాకర్, వీరబాబు, రాకేశ్, సుదర్శన్, సిద్దు, నాగేశ్వరావు పాల్గొన్నారు.

వృత్తికి న్యాయం చేసినప్పుడే గుర్తింపు

- ఎంపీపీ భూరెడ్డి కళావతి, జడ్పీటీసీ దామోదర్‌రెడ్డి

ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

నూతనకల్; జూన్ 29 : ఉద్యోగులు తమ వృత్తికి న్యాయం చేసినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ భూరెడ్డి కళావతీసంజీవ రెడ్డి, జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు తూము హనుమంతరావు ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధాసుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ రమామల్లారెడ్డి, ఎంఈఓ రాములు నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

రాజ్‌భవన్ ముట్టడిని విజయవంతం చేయాలి

- పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి

బొడ్రాయిబజార్, జూన్ 29 : నీట్ పరీక్ష పత్రాల లీకేజీకి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని, పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని ఐక్య విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో జూలై నిర్వహించే రాజ్‌భవన్ ముట్టడిని విజయవంతం చేయాలని పీవైఎల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్లగొండ నాగయ్య, ధరావత్ రవి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందన్నారు. పరీక్ష పత్రాల లీకేజీ పట్ల కేంద్రం ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లీకేజీకి కేంద్ర మంత్రి దేవేంద్ర ప్రధాన్ బాధత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి మున్నా అశోక్, కోశాధికారి బండి రవి, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

- ఇన్‌చార్జి డీఎంహెచ్ ఓ కల్యాణ్ చక్రవర్తి

పీహెచ్‌సీ పరిసరాలను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ కల్యాణ్‌చక్రవర్తి

మునుగోడు,జూన్ 29 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు వైద్యాధికారులు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ కల్యాణ్‌చక్రవర్తి సూచించారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రులోని పలు రికార్డులను పరిశీలించి, పేషంట్ల నమోదు,తదితర అంశాలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఆరోగ్య కేంద్రలోని పరిసరాలను పరిశీలించారు. సందర్భంగా స్థానిక వైద్యులు పలు సమస్యలను డీఎంహెచ్ఓవో దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో వైద్యాధికారులు నర్మద, మాధురి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన తెలుగు ఉపాధ్యాయులకు సన్మానం

మాదగోని శంకరయ్య, దాసోజు రవికుమార్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

రామగిరి, జూన్ 29: తెలుగు ఉపాధ్యాయులు, యోగా గురువు మాదగోని శంకరయ్య, ఉపాధ్యాయుడు దాసోజు రవికుమార్ భాష పండితుల అప్‌గ్రేడేషన్‌లో పదోన్నతి పొందారు. దాంతో నల్లగొండలోని ఎన్‌జీ కళాశాలలోని తెలుగు విభాగంలో సృజన సాహితీ వేదిక ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వేదిక కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న భాషోపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో విశ్వకర్మ తేజస్వీని సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు పెందోట సోము, అధ్యాపకులు కృష్ణకౌండిన్య, ప్రముఖ సాహితీ వేత్త రఘువీర్‌ప్రతాప్, విశ్వం ఫౌండేషన్ అధ్యక్షుడు దాసోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: సీఐ

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ జనార్దన్ గౌడ్

నిడమనూరు, జూన్ 29 : వ్యాపారులు దుకాణాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని హాలియా సీఐ జనార్దన్ గౌడ్ అన్నారు. నిడమనూరు పోలీస్ స్టేషన్ లో శనివారం కిరాణ